రహదారి నిబంధనలు పాటించాలి: సిఐ

వాహనాలు తనిఖీ చేస్తున్న సిఐ నరేష్

ప్రజాశక్తి - రాజోలు

వాహనదారులందరూ రహదారి నిబంధనలు పాటించాలని రాజోలు సిఐ టివి.నరేష్ అన్నారు. స్థానిక బస్ స్టాండ్ సమీపంలో శనివారం ఆయన సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీలు నిర్వహించారు. వాహనదారులకు డ్రైవింగ్ పట్ల అవగాహన కల్పించారు. వాహనాలకు సంబంధించిన పత్రాలను పరిశీలించారు. అలాగే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి మాత్రమే వాహనాలు నడపాలని సూచించారు. గ్రామాల కూడళ్ళలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా దుకాణదారులే జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

జోరుగా వడ్డీ వ్యాపారం

- సామాన్యుల అవసరం.. వడ్డీ వ్యాపారుల ఇష్టారాజ్యం
- అనుమతులు లేకుండా ఫైనాన్స్ దందా
- బాధితుల్లో చిరువ్యాపారులు, రైతులు

ప్రజాశక్తి - రాజోలు

జిల్లాలో అనాధికార వడ్డీ వ్యాపారం జోరుగా సాగుతోంది. ప్రజల అవసరాలను ఆసరా చేసుకొని కొందరు వ్యాపారులు అధిక వడ్డీలతో అమాయకుల నడ్డి విరుస్తున్నారు. ప్రధానంగా చిరువ్యాపారులు, ప్రయివేటు ఉద్యోగులు, ఒప్పంద కార్మికులనే లక్ష్యంగా ఈ నయా దందా సాగుతోంది. జిల్లా కేంద్రంలోని పలు హెూటళ్ళు, కిరాణా దుకాణాలు, కూరగాయల మార్కెట్, టీ, టిఫిన్స్, ఫుట్‌పాత్‌పై వ్యాపారం చేస్తున్న వారికి అప్పులు ఇస్తూ దందా సాగిస్తున్నారు. పోలీసులు పెద్దగా దృష్టి సారించకపోవడంతో వడ్డీ వ్యాపారులు చెలరేగిపోతున్నారు. జిల్లాలో రకరకాల పేర్లతో వడ్డీ వ్యాపారులు లావాదేవీలు సాగిస్తున్నారు. వారం వడ్డీ.. రూ.10 నుంచి రూ.20 వరకు వసూలు చేస్తున్నారు. ఎలాంటి పెట్టుబడి లేకుండా నాలుగు డబ్బులు ఉంటే చాలు వ్యాపారాన్ని మొదలు పెట్టేస్తున్నారు. ఎక్కువగా ఈ వ్యాపారంలో జిల్లా లోని వ్యాపారవేత్తలతో పాటు రాజకీయనాయకుల ప్రమేయం ఉండటం గమనార్హం. బినామీ పేర్లతో వ్యాపారాలు గుట్టుగా సాగిస్తున్నారు. చెక్, ప్రామిసరీ నోట్, వైట్ పేపర్ల మీద సంతకాలు తీసుకుంటూ అడిగిన కాడికి అప్పులు ఇచ్చేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో ఒప్పంద ఉద్యోగుల ఏటిఎం కార్డులను సైతం తనఖా పెట్టుకొని అప్పులు ఇస్తున్న పరిస్థితులు ఉంటున్నాయి. నిత్యం సాయంత్రం వేళల్లో రోజువారి వసూలు చేస్తున్నారు. పాఠశాలలు పున:ప్రారంభం కావడంతో పాటు ఖరీఫ్ కూడా మొదలైంది. దీంతో తల్లిదండ్రులు పిల్లల చదువుల కోసం, రైతులు సాగు పెట్టుబడుల కోసం ప్రయివేటు ఫైనాన్స్‌లను ఆశ్రయిస్తున్నారు.

అవసరాలే ఆసరాగా

ఖరీఫ్ ప్రారంభం కావడంతో రైతులు పంటల పెట్టుబడుల కోసం అల్లాడిపోతున్నారు. సకాలంలో బ్యాంకుల నుంచి పంట రుణాలు అందడం లేదు. రుణమాఫీ డబ్బులు ఖాతాల్లో జమ కాకపోవడంతో కొందరు, జమ అయినా బ్యాంకు నుంచి నగదు అందక కొందరు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో వారికి మరో దారి లేక వడ్డీ వ్యాపారుల వద్దకు పరుగులు పెడుతున్నారు. జిల్లాలో చిన్నవి.. పెద్దవి కలిపి అనుమతులు పొందినవి, పొందనివి 200లకు పైగా ఫైనాన్స్‌లు ఉన్నాయి.వీరంతా రూ.100కు రూ.3 నుంచి రూ.10 వరకు వడ్డీ వసూలు చేస్తున్నారని బాధితుల ద్వారా తెలుస్తోంది. తప్పనిసరి పరిస్థితుల్లో తమ వద్దకు వచ్చిన రైతులకు చెందిన భూముల పత్రాలను తాకట్టు పెట్టుకుంటున్నారు. ఖాళీ బాండ్ పేపర్ల మీద

రైతులతో పాటు వారి కుటుంబ సభ్యుల సంతకాలు చేయించుకుని అప్పులు ఇస్తున్నారు. అనుమతి లేకుండా దర్జాగా ఆఫీసులను ఏర్పాటు చేసుకుని తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. రైతులకు ఇచ్చే అప్పుల్లో ముందుగానే వడ్డీలను పట్టుకుని మిగతా డబ్బులు చెల్లిస్తున్నారు. రైతులు పంటలు పండగానే మొత్తం డబ్బులను ఒకేసారి కట్టాల్సి ఉంటుంది. ఏ మాత్రం ఆలస్యమైనా ఇచ్చిన డబ్బులకు మళ్లీ వడ్డీ వసూలు చేస్తున్నారు. అలాగే చిరు వ్యాపారులకు ఇచ్చే డబ్బుల్లోనూ ముందుగానే వడ్డీ తీసుకుని డబ్బులు చెల్లిస్తున్నారు. రోజువారీగా డబ్బులు వసూలు చేస్తుంటారు. దీంతో అప్పులు తీసుకున్న వారి నుంచి 20శాతం ఎక్కువగా వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

ఉపాధిగా మారుతూ

వడ్డీవ్యాపారం కొందరికి ఉపాధిగా మారుతోంది. ఎలాంటి పన్నులు చెల్లించకుండా, ఎటువంటి ఖర్చు లేకుండా ఇంటి నుంచే యథేచ్ఛగా ఈ దందాను సాగిస్తున్నారు. జిల్లా కేంద్రంలోనే వడ్డీ వ్యాపారం చేసేవారు దాదాపుగా 200 మందికి పైగా ఉంటారని తెలుస్తోంది. కొందరు వ్యాపారులు గ్రూపుగా ఏర్పడి రూ. 10 లక్షల నుంచి రూ.కోటి వరకు వ్యాపారం సాగిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండానే వ్యాపారం చేసే అవకాశం ఉండడంతో జిల్లాలో రోజురోజుకు వడ్డీ వ్యాపారుల సంఖ్య పెరిగి పోతున్నది. బంగారాన్ని కుదవ పెట్టుకుని మరీ తక్కువ సొమ్మును అప్పుగా ఇచ్చేస్తున్నారు. ఎలాగైతేనేమి అత్యవసరాలను తీర్చుకునేందుకు కొందరు గత్యంతరం లేక వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. ఇలా వడ్డీ వ్యాపారుల చేతిలో అమాయకులు బందీగా చిక్కి పోతున్నారు.

దందా సాగుతుందిలా

చిన్న వ్యాపారాలు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న చిరువ్యాపారులే లక్ష్యంగా వడ్డీ వ్యాపారం దందా సాగుతోంది. పలు చిన్న హోటళ్లు, కిరాణ దుకాణాలు, కూరగాయల మార్కెట్లోని చిరువర్తకులు, టీ, టిఫిన్స్, ఫుట్పాత్లపై వ్యాపారం చేస్తున్న వారికి అప్పులు ఇస్తూ దందా సాగిస్తున్నారు. ప్రామిసరీ నోటీసుపై ఎలాంటి వివరాలు నమోదు చేయకుండానే రెవెన్యూ స్టాంప్‌పై సంతకాలు తీసుకుంటున్నారు. ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందుగానే బలమైన జామీను తీసుకొని అప్పు చెల్లించేలా తరచూ ఒత్తిడి తెస్తున్నారు. కొన్ని సార్లు అప్పు వసూలు చేసే సమయంలో గొడవలకు దారితీసిన సందర్భాలున్నాయి. ఇలాంటి వడ్డీ వ్యాపారుల వల్ల ఎంతో మంది అమాయకులు ఇబ్బందులకు గురికావాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఈ వివాదాలు స్టేషన్ల వరకు వెళ్లినా పోలీసులను తమ ఆర్థిక పరపతితో తమవ్మెపు తిప్పుకొని ముక్కుపిండి మరీ వసూళ్లకు ఎగబడుతున్నారు. జిల్లా కేంద్రంలో కొంత మంది వ్యాపారులు గ్రూపుగా ఏర్పడి రూ. లక్ష నుంచి రూ. కోటి వరకు అనధికారికంగా వడ్డీ వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారు.

మండల కేంద్రాల్లోనూ జోరుగా

అమలాపురం, వాణిజ్య కేంద్రం రావులపాలెం, రామచమనద్రపురం,ముమ్మిడివరం,తుని, మండపేట, పి.గన్నవరం, రాజోలు, మల్కిపురం, అయినవిల్లి, కాట్రేనికోన మండలాల్లో జోరుగా వడ్డీ వ్యాపారం నడుస్తున్నట్లు సమాచారం. రూ.10వేలు అప్పు తీసుకుంటే ముందే వెయ్యి రూపాయలు తగ్గించి రూ. 9వేలను ఇస్తున్నారు. 3 నెలల్లో అప్పు సొమ్మును చెల్లించేలా షరతులు విధిస్తున్నారు. గడువులోగా అప్పు తీర్చకుంటే అపరాధం పేరిట అదనంగా సొమ్ములు వసూలు చేస్తున్నారు.

పట్టించుకోని పోలీసు యంత్రాంగం

నిత్యం జిల్లాలో రూ.కోట్ల వడ్డీవ్యాపారం జరుగుతున్నా పోలీసులు మాత్రం పట్టించుకోకపోవడంతో వడ్డీ వ్యాపారుల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. జిల్లాలో తరచూ పట్టుపడుతున్నా నిషేధిత గుట్కా, మట్కా, గంజాయి వ్యాపారం స్థాయిలోనే వడ్డీ వ్యాపారం సాగుతోంది. కూరగాయల మార్కెట్, తోపుడు బండ్లు, చిన్న, చిన్న వ్యాపారుల వద్ద నిఘా పెడితే అసలు వడ్డీ వ్యాపారం ఏ స్థాయిలో సాగుతుందో తెలుస్తుంది. ఈ వ్యాపారాన్ని కట్టడి చేస్తే పేద ప్రజల ఆర్థిక దోపిడీ నుంచి కాపాడడమే కాకుండా ప్రభుత్వానికి పన్నుల రూపంలో అధిక ఆదాయం సమకూరే అవకాశం ఉంది.

కఠిన చర్యలు తప్పవు

అప్పు తీసుకోవడం, ఇవ్వడం నేరం కాదు కానీ.. ఆర్‌బిఐ నియమ నిబంధనల ప్రకారం మనీ లాండరింగ్ చట్టంలోని నిబంధనల ప్రకారం చట్టబద్ధంగా ఎవరైనా అనుమతులు తీసుకొని వ్యాపారం చేసుకోవచ్చు.చట్టవిరుద్ధంగా, అధిక వడ్డీలతో సామాన్యులపై దౌర్జన్యం చేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. **-నరేష్ కుమార్, సిఐ రాజోలు**

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

విద్యార్థులతో మాట్లాడుతున్న డిఇఒ సలీం బాషా

ప్రజాశక్తి - కాట్రేనికోన

ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటించాలని డిఇఒ షేక్ సలీం బాషా అన్నారు. శనివారం మండల పరిధిలోని కాట్రేనికోన, చెయ్యేరు, దొంతుకుర్రు జడ్‌పి హైస్కూళ్లను సందర్శించి ప్రభుత్వం అందజేసిన విద్యా మిత్ర కిట్లను పరిశీలించారు. హైస్కూళ్లలో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని స్వయంగా పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు అందిస్తున్నారో లేదో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఫ్ఎవన్ పరీక్షలకు విద్యార్థులు అందరినీ సంసిద్ధ పరచాలని, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రధానోపాధ్యాయులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రభుత్వం పంపిణీ చేసిన విద్యామిత్ర కిట్ల ద్వారానే పాఠశాలకు విద్యార్థులు రావాలని సూచనలు చేశారు. అనంతరం విద్యార్థుల తరగతి గదులను పరిశీలించారు. ఆయన వెంట ఎంఇఒ వెంకటరమణ, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

చెక్కు ను అందజేస్తున్న ఎంఎల్ఎ ఆనందరావు

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

పేద ప్రజల సంక్షేమం, వారి అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు అన్నారు. సన్నవిల్లిలో శనివారం సర్పంచ్ చిక్కం పెదబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇటీవల ఉపాధి పనులు చేస్తూ మృతి చెందిన తొత్తరమూడి కాంతమ్మకు ఉపాధి హామీ చట్టం నుంచి మంజూరైన రూ.50 వేలు చెక్కును ఆమె కుమార్తె సరోజినికి ఎంఎల్ఎ ఆనందరావు అందజేశారు. అలాగే గనిశెట్టి గోవిందరాజులుకు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.1లక్షా 50 వేల చెక్కును కూడా ఎంఎల్ఎ ఆనందరావు అందజేసి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగన్ వాడీ కేంద్రానికి మంజూరైన ఎల్ఇడి టివిని కూడా ఆయన అందజేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ, రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి మెట్ల రమణ బాబు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కంకటాల రామం, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, మాజీ ఎంపిపి బొర్రా ఈశ్వరరావు, మాజీ జడ్‌పిటిసి సభ్యుడు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దేశంశెట్టి లక్ష్మీనారాయణ, సొసైటీల అధ్యక్షులు చిక్కం ఉమేష్, ఆకేటి పెద్ద, గ్రామ కమిటీల అధ్యక్షులు గనిశెట్టి రాము, చీకట్ల ఏసుబాబు, ఉపాధి ఎపిఒ ఎం.వీరబాబు తదితరులు పాల్గొన్నారు

సమాచార హక్కు చట్టంపై అవగాహన

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక జిల్లా ఉద్యాన శాఖ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం-2005పై జిల్లా ఉద్యాన అధికారి బివి.రమణ ఆధ్వర్యంలో శనివారం అమలాపురం పట్టణంలోని సిబ్బందికి అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పరిపాలనలో పారదర్శకత, బాధ్యత కలిగిన సేవలందించడంలో సమాచార హక్కు చట్టం ఎంతో కీలకమని పేర్కొన్నారు. కార్యాలయ సిబ్బందికి ఈ చట్టంపై పూర్తిగా అవగాహన ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఉద్యోగి తన బాధ్యతల పరిధిలో ఈ చట్టాన్ని సమర్థవంతంగా అమలు పరచాలని సూచించారు. చట్టంలోని ముఖ్య అంశాలు, సమాచార అభ్యర్థనలు ఎలా అందుకోవాలి, సమయ పాలన ఎలా చేయాలి వంటి అంశాలపై వివరణాత్మకంగా తెలియజేశారు. కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ బండారు

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

ప్రజాశక్తి - కొత్తపేట

విజన్ - 2047లో భాగంగా కొత్తపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యమని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ 2047 లో భాగంగా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ ఎం. మురళీ కృష్ణతో ఎంఎల్ఎ చర్చించారు. విజన్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా నియోజకవర్గంలో కార్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు మురళీకృష్ణ తో కలిసి ఎంఎల్ఎ పలు ప్రాంతాలను పరిశీలించారు. కొత్తపేట పంచాయతీ, మండల పరిషత్ కార్యాలయం, సచివాలయాలు సమీపంలోని ప్రాంతాలను వారు పరిశీలించారు. త్వరలోనే నియోజకవర్గంలో ఒక కార్యాలయాన్ని ఏర్పాటు చేసి విజన్ 2047 కార్యక్రమంలో భాగంగా కొత్తపేట నియోజకవర్గంలోని రావులపాలెం, ఆత్రేయపురం, ఆలమూరు, కొత్తపేట మండలాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేసి, ప్రజల సంక్షేమం కోసం పథకాలు, ప్రణాళికలను రూపొందించి, రాష్ట్రంలోనే నియోజకవర్గాన్ని ప్రథమ స్థానంలో నిలిచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట సర్పంచ్ మూసి విజయలక్ష్మి, భాస్కరరావు, కంఠం శెట్టి శ్రీనివాసరావు, వాసంశెట్టి సత్యనారాయణ, బీర ఇస్సార్ తదితరులు పాల్గొన్నారు

ఉత్సాహంగా స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర

- పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు
- అవగాహనా ర్యాలీల నిర్వహణ

అమలాపురంలో దుకాణాలు తనిఖీ నిర్వహిస్తున్న కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వ:హించారు. ఈ సందర్భంగా అధికారులు అవగాహనా ర్యాలీలు, ప్రతిజ్ఞలు చేశారు. ఈ సందర్భంగా ప్లాస్టిట్ వినియోగాన్ని నియంత్రించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. **అమలాపురం:** ప్లాస్టిక్ కాలుష్యాన్ని నియంత్రించాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందని ఆ దిశగా పౌరులు చైతన్యవంతులు కావాలని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ పిలుపునిచ్చారు.. శనివారం స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా రైతు బజార్ నిర్వహణ అంశాలు మరియు ప్లాస్టిక్ కు బదులు ఇతర ప్రత్యామ్నాయ సంచులు వినియోగం షాపును ఆయన పరిశీ లించారు కార్యక్రమంలో జిల్లా మార్కె టింగ్ శాఖ అధికారిని కె.విశా లాక్షి, మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్, ఎస్టేట్ అధికారి తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం:** ప్రజల ఆరోగ్య భద్రతకు ముప్పు కలిగిస్తున్న ప్లాస్టిక్ వాడకం తగ్గించేందుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకరించాలనీ రామచంద్రపురం మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, కమిషనర్ రాజు అన్నారు. మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహించిన స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు, కూటమి పార్టీ నాయకులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. మండలం లోని హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు అధ్యక్షతన ప్లాస్టిక్ నిషేధంపై గ్రామస్థులకు అవగాహన రాలి నిర్వహించారు. గ్రామ సచివాలయం వద్ద గ్రామ సభ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సబ్బిళ్ళ ప్రసాద రెడ్డి, వార్డ్ సభ్యులు గొల్ల పల్లప పద్మరాజు సచివాలయం, పంచాయతీ రెవెన్యూ, ఆరోగ్య, అంగన్‌వాడీ, డ్వాక్రా సిబ్బంది ఆశాలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. **మండపేట:** ప్లాస్టిక్ మహమ్మారిని ప్రజలంతా స్వచ్ఛందంగా తరిమికొడితేనే భవిష్యత్ తరాల మనుగడ సాధ్యమవుతుందని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట మున్సిపల్ చైర్మన్ పతివాడ రాణి ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్రా స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో కమిషనర్ టివి.రంగారావు, మెప్మా ఆర్పీలు, సచివాలయ ఉద్యోగులు, కోన సత్యనారాయణ, మున్సిపల్ డిఇ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** గ్రామీణ ప్రాంతాల్లో ప్లాస్టిక్ నిషేధంతోనే స్వచ్ఛత గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఎంపిడిఒ రాజేంద్రప్రసాద్ అన్నారు. అంగర లో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వాసా కోటేశ్వరరావు, ఉపసర్పంచ్ యర్రా వీరన్న బాబు, ఇఒపిఆర్‌డి ఆర్.మోహన్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు:** ప్లాస్టిక్ నిషేధంతోనే పల్లెల్లో స్వచ్ఛత సాధ్యమని ఇంచార్జ్ డిఎల్‌పిఒ, ఎంపిడిఒ ఎ.రాజు, తహశీల్దార్ కెజె.ప్రకాష్ బాబు, సబ్ రిజిస్టర్ సరోజినీ కుమారి వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఎఒ మెహర్ ప్రకాష్, ఎంఇఒలు అప్పాజీ, సుబ్బరాజు, సబ్ రిజిస్టర్ సీనియర్ అసిస్టెంట్ విశ్వ ప్రసాద్, బి గుమస్తా సుబ్రహ్మణ్యం, వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** గ్రామీణ ప్రాంతాల్లో ప్లాస్టిక్ నిషేధంతోనే స్వచ్ఛత గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఎంపిడిఒ రాజేంద్రప్రసాద్ అన్నారు. అంగరలో జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వాసా కోటేశ్వరరావు, ఉపసర్పంచ్ యర్రా వీరన్న బాబు, ఇఒపిఆర్ డిఆర్.మోహన్, సచివాలయ సిబ్బంది, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు. **అయినవిల్లి:** ప్లాస్టిక్ వాడకం పెనుముప్పు అని కార్యదర్శి పి భవాని సూచించారు మాగం గ్రామంలో గ్రామ సర్పంచ్ కాశి సత్యనారాయణ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు. **ఆత్రేయపురం:** ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణే పల్లెల్లో స్వచ్ఛత సాధనకు మార్గమని ఎంపిడిఒ బికెఎస్ఎస్.వెంకట్ రామన్ అన్నారు. శనివారం ఆత్రేయపురం గ్రామంలో పారిశుధ్య నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రంలో డిప్యూటి ఎంపిడిఒ డి.చిన్న అబ్బులు, పంచాయతీ కార్యదర్శి, ఆర్ఎస్ఎస్‌వి.ప్రసాద్, షేక్ షమీర్ వల్లీ, ఎపిఒ, సిహెచ్.విజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** . నగర పంచాయతీ పరిధిలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.ప్రభా కర్ కార్యక్రమంలో అధ్యాపకులు డి. పల్లంరాజు(కెమిస్ట్రీ), ముబిన్ మహ మ్మద్(కామర్స్), విద్యార్థులు పాల్గొన్నారు.అలాగే నగర పంచాయతీ కమిషనర్ ఆధ్వర్యంలో అవగాహన కలిగించారు.కార్యక్రమంలో వార్డు సచివాలయ శానిటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **అంబాజీపేట:** ప్లాస్టిక్ వల్ల మానవ జీవితానికి ముప్పు పొంచిఉందని డాక్టర్ సుమలత పేర్కొన్నారు. అంబాజీపేట పిహెచ్‌సి డాక్టర్ కెఎన్.శ్రీనివాస్ ఆధ్వర్యం ప్లాస్టిక్ నిషేధిస్తాం వాటి స్థానంలో గుడ్డ సంచులను వినియోగిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. సిహెచ్ఒ బి.అప్పారావు, సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. అంబాజీపేట సెంటర్లో సర్పంచ్ నాగాబత్తుల శాంతాకుమారి సుబ్బారావు ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి కె.శ్రీనివాస్, నాయకులు గణపత్తి వీర రాఘవులు, పత్తి దత్తుడు,రవణం రాము, దొమ్మేటి శ్యామ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు. **కొత్తపేట:** వాడపాలెం సర్పంచ్ త్సామా ఆదినారాయణమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఎల్ఎ బండారు సత్యానందరావు, కొత్తపేట నియోజకవర్గ ప్రత్యేక అధికారి, జిల్లా ఉద్యాన అధికారి బివి.రమణ తదితరులతో కలిసి విద్యార్థులు, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో. బండారు బుల్లి తాత, కంఠం శెట్టి శ్రీనివాస్, బండారు అబ్బులు, బీర్ ఇస్సాక్, ఎంపిడిఒ నరేష్ కుమార్, ఎంఇఒ ఎం.హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

మండపేటలో నిర్వహించిన ర్యాలీలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ వేగుళ్ల

ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేస్తున్న విద్యుత్ అధికారులు

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసిన అధికారులు

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి - రామచంద్రపురం

ట్రాన్స్‌ఫార్మర్ లేకపోవడంతో పంట పొలాలు ఎండుతున్న తీరుపై ప్రజాశక్తి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి శనివారం అధికారులు స్పందించారు. కె.గంగవరం మండలం యండగండిలో మరమ్మతులకు గురైన డిటిఆర్ ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో కొత్త 16 కెవి ట్రాన్స్‌ఫార్మర్‌ను కె.గంగవరం విద్యుత్ శాఖ ఎఇ భాస్కరకుమార్ సిబ్బంది కలిపి ఏర్పాటుచేశారు. ఈ ట్రాన్స్‌ఫ్మారర్ ఏర్పాటుతో పంట పొలాలకు విద్యుత్తు మోటార్లతో నీటిని తోడుకోవచ్చని ఎఇ వివరించారు. మండలంలో ఎక్కడైనా ఏదైనా విద్యుత్ సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకొని రావాలని ఆయన తెలియజేశారు. రైతుల సమస్యను ప్రచురించిన ప్రజాశక్తి దినపత్రికకు ఎండగండి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

కార్టూ'నిజం'



ఇంటింటికీ తాగునీరు అందించడమే ధ్యేయం

కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఎ సుబ్బరాజు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. మండలంలోని అనాతవరం పంచాయతీ పరిధిలో స్థానిక సర్పంచ్ మిమ్మితి చిరంజీవి ఆధ్వర్యంలో జల జీవన్ మిషన్ పథకంలో మంజూరైన వాటర్ ట్యాంకు నిర్మాణానికి శనివారం ఎంఎల్ఎ సుబ్బరాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికీ కుళాయి ట్యాప్ ద్వారా మారుమూల ప్రాంతాల ప్రజలకు సైతం సురక్షితమైన తాగునీరు అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యుడు కుడిపూడి శివ శంకర రావు, చెల్లి అశోక్, గొలకోటీ దొరబాబు, గుత్తుల సాయి, దాట్ల పథ్విరాజ్, కురసాల శివ బాబు, వాసంశెట్టి పట్టాభి రామయ్య, కుంచే శ్రీను, మునుకోటి ఏసుబాబు, దంగేటి పండులతో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

నాణ్యమైన బోధనకు క్లస్టర్ సమావేశాలు దోహదం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యతతో కూడిన బోధన కు క్లస్టర్ సమావేశాలు దోహదం చేస్తాయని ముమ్మిడివరం మండల విద్యా శాఖాధికారులు పేర్కొన్నారు. మండలంలోని గేదెలంక స్కూల్ కాంప్లెక్స్ క్లస్టర్ సమావేశం శనివారం గేదెలంక పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుడు గెడ్డం హరిబాబు అధ్యక్షతన జరిగిన క్లస్టర్ సమావేశానికి ఎంఇఒ లు గౌరీ శంకర్, ఉదయ భాస్కర్ లు పాల్గొని మాట్లాడారు. కాంప్లెక్స్ పరిధిలోని 19 ప్రాథమిక, 4 ఉన్నత పాఠశాలల పరిధిలోని గేదెల్లంక ముమ్మిడివరం, అయినాపురం, అనాతవరం క్లస్టర్లో సమావేశాలు జరుగుతాయన్నారు. ఈ సమావేశంలో నలుగురు ప్రధానోపాధ్యాయులు, 80 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాగంలో విద్యార్థులకు పంపిణీ చేస్తున్న బ్యాంక్ ఆఫ్ బరోడా సిబ్బంది

విద్యార్థులకు పుస్తకాలు, పెన్నుల పంపిణీ

ప్రజాశక్తి - అయినవిల్లి

మాగం గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాంచ్ మేనేజర్ రాజేష్ అధ్వర్యంలో పుస్తకాలు, పెన్నులను శనివారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ బ్యాంకు అప్ బరోడా స్థాపించి 118 ఏళ్లు పూర్తయిన సందర్భంగా మాగం శాఖ అధ్వర్యంలో సామజిక బాధ్యతలో భాగంగా స్థానిక గ్రామంలో విద్యార్థుల కు పుస్తకాలు అందజేశామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కాశీ సత్య నారాయణ, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

జనుపల్లిలో జనసురక్షా శిబిరం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

జనుపల్లి గ్రామంలో జన సురక్షా శిబిరాన్ని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. బ్యాంకింగ్ జన సురక్ష కార్యకలాపాలపై అవగాహన కల్పించామని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ బిజిఆర్.నాయుడు తెలిపారు. అనంతరం గ్రామానికి చెందిన కే నాగభూషణం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి గత మే 20న మరణించారు. మృతుని భార్య కె.లక్ష్మికి పిఎం సురక్ష బీమా యోజన ద్వారా రూ.2 లక్షల బీమా పరిహార మొత్తాన్ని అందజేసినట్లు నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డిఎం.కేశవ వర్మ, యుబిఐ బ్రాంచ్ హెడ్ కె. శశిధర్, గానాల వెంకటేశ్వరరావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

చొప్పెల్ల పిఎసిఎస్ చైర్మన్‌గా వెంకటేశ్వరరావు

వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - ఆలమూరు

మండలం లోని చొప్పెల్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం త్రిసభ్య కమిటీ చైర్ పర్సన్ గా జనసేన పార్టీకి చెందిన నాగిరెడ్డి వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. ఈయన 2001లో చెముడులంక ఎంపిటిసి సభ్యునిగా టిడిపి నుంచి గెలుపొందారు. అలాగే మండల పరిషత్ ఉపాధ్యక్షులుగా ఆ కాలంలో పనిచేశారు. ఈ పిఎసిఎస్ పరిధిలో చొప్పెల్ల, చెముడులంక, మడికి, బడుగువానిలంక గ్రామాలకు చెంది ఉంది. రైతులకు ఉత్తమ సేవలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా తెలిపారు. అలాగే తనకు ఈ పదవి రావడానికి సహకరించిన కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావుకు, కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ కమిటీలో సభ్యులుగా చొప్పెల్ల కు చెందిన నాగిరెడ్డి స్వామిని, మడికి శివారు మల్లవానితోటకు చెందిన పంపన సురేష్ కుమార్ లను నియమించారు. దీంతో పలువురు ప్రముఖులు త్రిసభ్య కమిటీ కి అభినందనలు తెలియజేస్తున్నారు.

నేరాలు ఘోరాలు

గడ్డి మందు తాగిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గొల్లప్రోలు

గడ్డి మందు తాగిన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించడంతో శనివారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...ఈనెల 8వ తేదీన చేబ్రోలు గ్రామానికి చెందిన సారిపల్లి నాగేశ్వరరావు(30) కూలి పని చేస్తుంటాడు. ఇంటికి పట్టిన చెదను తొలగించడానికి గడ్డి మందు నీటిలో కలిపి బాటిల్లో వేసి కొట్టాడు. మిగిలిన మందును అదే బాటిల్లో పెట్టి కూలికి వెళ్లాడు. సాయంత్రం తిరిగి వచ్చిన నాగేశ్వరరావు మంచినీళ్ల అనుకుని పొరపాటున గడ్డి మందు కలిపిన బాటిల్లో నీటిని తాగాడు. దీంతో వాంతులు చేసుకోవడంతో అతని భార్య సారిపల్లి నాగలక్ష్మి పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించింది. అనంతరం మెరుగైన వైద్య నిమిత్తం కాకినాడ జిజిహెచ్‌కు తరలించి చికిత్స అందించారు. చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించి శనివారం తెల్లవారుజామున మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. దీనిపై గొల్లప్రోలు ఎస్ఐ ఎన్.రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

అన్నంపల్లి టోల్ గేటు వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ, ఒక యువకుడు మృతి చెందారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇవి.. ముమ్మిడివరం జాతీయ రహదారి 216పై అన్నంపల్లి టోల్‌గేట్‌కు సమీపంలోని లక్ష్మీదేవిలంక వద్ద శనివారం ముమ్మిడివరం నుంచి మురమళ్ల వెళుతున్న ఆటో ముందు వెళుతున్న ధాన్యం లోడు ట్రాక్టర్‌ను తప్పించి వేగంగా వెళ్లింది. ఈ సమయంలో యానాం వైపు నుంచి అమలాపురం వైపు మోటార్‌సైకిల్‌పై వస్తున్న తూర్పుగోదావరి జిల్లా దిగమర్రుకు చెందిన బొడ్డు రాంబాబు(24) వేగంగా వచ్చి ఆటోను ఢీ కొన్నాడు. దీంతో ఆటోలో ఉన్న మహిళ రోడ్డుపై పడిపోగా ధాన్యం లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ ఆమె మెడ భాగంపై నుంచి వెళ్లింది. ఈ ప్రమాదంలో మహిళ తల తెగిపడి అక్కడికక్కడే మృతి చెందింది. తీవ్రంగా గాయపడ్డ రాంబాబును హైవే అంబులెన్స్‌లో అమలాపురం ప్రయివేటు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. మహిళ ఆచూకీ తెలియాల్సి ఉంది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జ్వాలా సాగర్ తెలిపారు.

గోదావరిలో స్నానం చేస్తూ యువకుడు గల్లంతు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

తన స్నేహితులతో శనివారం వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి వచ్చి గోదావరిలో స్నానం చేస్తూ ఒక యువకుడు గల్లంతయ్యాడు. పోలీసులు వివరాలు ప్రకారం.. ఖమ్మం జిల్లా వేంసూరు మండలం లచ్చన్న గూడెం గ్రామానికి చెందిన పామర్తి సాయి దినేష్ (22) సత్తుపల్లి వెస్ట్ మదర్ థెరిసా కాలేజీలో ఇంజినీరింగ్ చదువుతున్నాడు. శనివారం తన స్నేహితులతో వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చి గౌతమి గోదావరి నదిలో స్నానానికి దిగారు. గౌతమీ నది ఉదతంగా ప్రవహించడంతో నీటి వరవడికి సాయి దినేష్ స్నానం చేస్తుండగా ప్రమాదవశాస్తు మునిగి గల్లంతయ్యాడు. అయితే అతని తోటి స్నేహితులు సురక్షితంగా బయటపడ్డారు. విషయం తెలుసుకున్న పోలీసులు స్థానికులు గాలింపు చర్యలు చేపట్టారు. నదిలో నీటి ఉధృతి ఎక్కువగా ఉండటంతో సాయి దినేష్ ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో ఎన్‌డిఆర్ఎఫ్ బలగాలు, పోలీసులు సాయి దినేష్ కోసం గాలిస్తున్నారు.

గంజాయి విక్రయిస్తున్న నలుగురి అరెస్టు

ప్రజాశక్తి - మామిడికుదురు

నగరంలో గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు శనివారం పోలీసులు దాడి చేశారు. మాజీ ఎంఎల్ఎ నీతిపూడి గణపతి రావు సమాధి వద్ద నలుగురు యువకులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 950 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ ఎ.చైతన్యకుమార్ తెలిపారు. ఈ కేసులో యానాంకు చెందిన కనపర్తి వెంకట దుర్గ, పెద్దిరెడ్డి గోవిందరాజు, పల్లం గ్రామానికి చెందిన పెమ్మాడి నాగూర్, పుచ్చల్లంకకు చెందిన ఎన్నాబత్తుల వెంకట్ ను అరెస్టు చేశామన్నారు. వీరిని రిమాండ్ కొరకు రాజోలు కోర్టుకు తరలించామని చెప్పారు.

చిన్నారిపై బాలుని అత్యాచారం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ఎస్.యానాంలో ఏడేళ్ల చిన్నారిపై పక్కింటికి చెందిన బాలుడు అత్యాచారానికి పాల్పడిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనికి సంబంధించిన వివరాలను ఎస్ఐ సిహెచ్.రాజేష్ శనివారం విలేకరులకు తెలిపారు. ఎస్.యానంలో రెండు రోజుల క్రితం తన ఏడేళ్ల కుమార్తెపై పక్కింటి బాలుడు అత్యాచారం చేసినట్టు శుక్రవారం రాత్రి బాలిక తల్లి తమకు ఫిర్యాదు చేసిందన్నారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శనివారం సంఘటన స్థలానికి అమలాపురం డిఎస్‌పి, టిఎస్ఆర్‌కె.ప్రసాద్, అమలాపురం రూరల్ సిఐ డి.ప్రశాంత్ కుమార్ వెళ్లి దర్యాప్తు జరిపామన్నారు. అత్యాచారానికి గురైన బాలిక వైద్య పరీక్షల నిమిత్తం అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించినట్టు ఎస్ఐ, రాజేష్ తెలిపారు.

సారా బట్టీలపై ఎక్సైజ్ అధికారుల దాడులు

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలోని పలు గ్రామాల్లో సారా బట్టీలపై ఎక్సైజ్ అధికారులు శనివారం విస్తత దాడులు నిర్వహించారు. సుమారు 36 మంది సిబ్బందితో మండలంలోని కరగపాడు, బుచ్చిపాలెం, రేగులగుంట, గుడ్డిగూడెంలో విస్తత దాడులు నిర్వహించారు. ఈ దాడులలో కరగపాడు పరిధిలో సుమారు 400 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి కేసు నమోదు చేసినట్టు వారు తెలిపారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

ప్రజాశక్తి - రాజానగరం

తూర్పు గానుగూడెం బస్టాండ్‌లో ఒడిషా రాష్ట్రం కాశీనగర్‌కు చెందిన రొక్క గిరిధర్ (35) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ప్యాంట్ జేబులో ఉన్న ఆధార్ కార్డు ఆధారంగా గుర్తించినట్టు సిఐ ప్రసన్న వీరయ్య గౌడ్ తెలిపారు. విఆర్ఓ ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు.

ఆంధ్రా పేపర్ మిల్ చుట్టూ రాజకీయం

రాజమహేంద్రవరం నగరంలో ఆంధ్రా పేపర్‌మిల్ కార్మికుల, సమస్యలు వారి ఉద్యమాలకు కేంద్రంగా మారింది. నగర రాజకీయ దిశ, వాదనలు, ఆరోపణలు అన్నీ ఇప్పుడు ఈ అంశం చుట్టూనే తిరుగుతున్నాయి.

ఆంధ్రా పేపర్ మిల్ కార్మికుల సమస్యలు

ఆంధ్రా ఆంధ్ర పేపర్ లిమిటెడ్ పరిశ్రమను 2018లో ఇంటర్నేషనల్ పేపర్ నుండి వెస్ట్ కోస్ట్ పేపర్స్ కొనుగోలు చేసింది. అప్పటినుండి 2025 వరకు వెస్ట్ కోస్ట్ పేపర్స్ యాజమాన్యం కార్మికులకు వేతన ఒప్పందం చేయలేదు. 2018-19 నుంచి 2024-25 వరకూ మధ్యలో ఒక్క కోవిడ్ సంవత్సరం మినహాయించి అన్ని సంవత్సరాలు పరిశ్రమ పెద్ద లాభాల్లో నడిచింది. ఏటా కనీసం రూ.100 కోట్లు మొదలుకొని గరిష్టంగా రూ.550 కోట్ల వరకు నికర లాభాలు వచ్చాయి. అయినా యాజమాన్యం ఇన్ని లాభాలకు కారణమైన పర్మినెంట్, కాంట్రాక్ట్ కార్మికులకు వేతన ఒప్పందం చేయడానికి నిరాకరిస్తూ వస్తోంది. దీనికి తోడు యాజమాన్యంలో ఉన్న కొంతమంది ప్రతినిధులు ఒక కార్మిక నాయకుడు కలిసి పరంపర పేరుతో 115 ఉద్యోగాలను ఒక్కోటి రూ.12 లక్షల నుంచి రూ.22 లక్షలకు అమ్ముకొని జేబులు నింపుకున్నారు. యాజమాన్యం గతంలో కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కుల్ని చట్టబద్ధంగా వచ్చిన సౌకర్యాలను ఏకపక్షంగా తొలగిస్తూ వచ్చింది. యాజమాన్య నిరంకుశ వైఖరికి విసిగిపోయిన కార్మిక వర్గం అన్ని కార్మిక సంఘాలు ఏకమై 2024 ఏప్రిల్‌లో 22 రోజులు సమ్మె నిర్వహించారు. సమ్మె విరమణ సందర్భంలో గడిచిన కాలానికి వేతన ఒప్పందం చేయడానికి యాజమాన్యం రాతపూర్వకంగా అంగీకరించింది. కానీ సమ్మె విరమణ అనంతరం చర్చల పేరుతో కాలయాపన చేసి వేతన ఒప్పందాన్ని చేయలేదు. ఇంతటితో ఆగక పర్మినెంట్ కార్మికుల రిటైర్మెంట్ వయసు 60 ఏళ్లకు పెంపుదల చేస్తూ 2019లో అంగీకరించిన యాజమాన్యం ఇటీవల జూన్ 30 2025న ఒక కార్మికుని 58 ఏళ్లకుపే బలవంతంగా ఉద్యోగ విరమణ చేసింది. దీంతో కార్మికులు మెరుపు సమ్మెకు దిగారు. సిపిఎం చొరవతో మంత్రి కందుల దుర్గేష్ జోక్యం చేసుకుని కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు సమక్షంలో యాజమాన్యానికి కార్మిక సంఘాల నేతలకు మధ్య సమావేశం ఏర్పాటు చేశారు. అక్రమంగా పెట్టిన లాకౌట్ తీసేయడానికి 47 మందిని సస్పెండ్ చేసిన ఉత్తర్వులు ఉపసంహరించుకోవడానికి యాజమాన్యాన్ని అంగీకరింప చేశారు. దీంతోపాటు కార్మిక శాఖ ముఖ్య కార్యదర్శి సంయుక్త కార్యదర్శి సమక్షంలో యాజమాన్యానికి కార్మిక సంఘానికి మధ్య జూలై 16న విజయవాడలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

కార్మికుల పక్షాన నిలబడిన సిపిఎం

అధికారంలో వైసిపి ఉన్న సమయంలోనూ, ఇప్పుడు కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత సిపిఎం పేపర్ మిల్ కార్మికుల పక్షాన పోరాటశక్తిగా నిలిచింది. పరిశ్రమలో ఉన్న అన్ని కార్మిక సంఘాలనూ ఏకతాటిపైకి తీసుకువచ్చి, యాజమాన్యం నిరంకుశ వైఖరిపై నిరంతర పోరాటం చేస్తోంది. కార్మిక హక్కుల విషయంలో రాజీ లేని ధోరణి చూపుతోంది.

టిడిపి, వైసిపి పరస్పర ఆరోపణలు

టిఎన్‌టియుసి నాయకుడు ప్రవీణ్ చౌదరి, యాజమాన్యంతో కుమ్మక్కై ఉద్యోగాలు అమ్ముకున్నారన్న ఆరోపణలు తీవ్రంగా వినిపించాయి. కాంట్రాక్టు కార్మికుల భవిష్యత్‌ను ఫణంగా పెట్టి ఉద్యోగాలు అమ్ముకుని కోట్లు సంపాదించారని పెద్ద ఎత్తున చర్చ సాగిన నేపథ్యంలో ఆయనా తరువాత వైసిపిలో చేశారు. ప్రస్తుత పేపర్ మిల్ కార్మికుల దుస్థితికి వైసిపి కారణం అని కాదు టిడిపినే కారణం అని ఆరోపించుకుంటున్నారు. ప్రవీణ్ చౌదరిని ఆనాడు టిడిపి బహిష్కరించలేదు. వైసిపిలో చేరిన తర్వాత టిడిపి నాయకులు విమర్శించలేదు. మరోపక్క టిడిపిలో ఉండగా అవినీతి ఆరోపణలు వచ్చిన వాడిని వైసిపి పార్టీ దర్జాగా చేర్చుకుంది.

రంగరాయ కళాశాలలో లైంగిక వేధింపులు

కాకినాడ జిల్లాలోని రంగరాయ కళాశాలలో ఫార్మసీ విద్యార్థినులపై ల్యాబ్ ఉద్యోగులు లైంగిక వేధింపులకు పాల్పడిన అంశం కలకలం రేపింది. నిందితులను అరెస్టు చేయాలని సర్వత్రా ఆందోళనలు చేపట్టడంతో ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుంది. మహిళా కమిషన్ సైతం కళాశాలలో విచారణ చేపట్టింది. నిందితులను సస్పెండ్ చేయడంతో పాటు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

స్మార్ట్ మీటర్లపై ఆందోళన

స్మార్ట్ మీటర్ల ఏర్పాటుపై ప్రజల్లో సర్వత్రా ఆందోళన నెలకొంది. సిపిఎం ఆధ్వర్యాన పలుచోట్ల కరపత్రాలు పంచుతూ ఆందోళన చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ కూడా స్మార్ట్ మీటర్ల ఏర్పాటుపై ఆందోళనలు చేపట్టింది. టిడిపి ప్రతిపక్షంలో ఉండగా స్మార్ట్‌మీటర్లు బిగిస్తే పగులగొట్టాని పిలుపు ఇచ్చింది. నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్పొరేట్ కంపెనీలకు అదానీ, మోడీలకు దాసోహం అయ్యింది.

- స్వేచ్ఛా అరుణం

పలుచోట్ల సుపరిపాలనలో తొలి అడుగు

ప్రజాశక్తి - యంత్రాంగం

టిడిపి ఆధ్వర్యంలో జిల్లాలో శనివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.

మండపేట: పట్టణంలోని 26,27,28 వార్డులలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు పాల్గొన్నారు. **రావులపాలెం:** ప్రజల ఆశయాలకు అనుగుణంగా కూటమి పాలన సాగిస్తుందని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు తెలియజేసారు. కేతరాజుపల్లిలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. **కొత్తపేట:** కొత్తపేటలో జరిగిన కార్యక్రమంలో ఎంఎల్ఎ బండారు సత్యానందరావు పాల్గొన్నారు.

డాక్టర్ శ్రీనివాస్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని పినపల్ల పశు వైద్యాధికారి, ఎపి వెటర్నరీ నాన్ గ్రాడ్యుయేట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఈదల శ్రీనివాస్ చౌదరికి జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఆలమూరులో శనివారం ఈదల శ్రీనివాస్ ఇంటి వద్ద జరిగిన సంస్మరణ సభలో పలువురు అధికారులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. వారిలో జిల్లా పశు సంవర్ధక శాఖ డిహెచ్ఒ కె.వెంకట్రావు, తాడేపల్లిగూడెం డిప్యూటీ డైరెక్టర్ ఎల్.కె.సుధాకర్, డీడీ జొన్నాడ సత్యనారాయణ, అసిస్టెంట్ డైరెక్టర్స్ ఒ.రామకృష్ణ, ఎల్.అనిత, వైద్యాధికారులు మోటూరి రామారావు, భాను ప్రసాద్, విజయ కుమాం తదితరులు ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి

ప్రజాశక్తి - మామిడికుదురు

ప్రతి ఒక్కరూ అమ్మ కోసం ఒక మొక్క నాటి పర్యావరణాన్ని పరిరక్షణకు కృషి చేద్దామని డాక్టర్ అయ్యగారి వెంకటేశ్వరరావు అన్నారు 'మై భారత్" సహకారంతో ఆక్సిజన్ అసోసియేషన్ సంస్థ ఆధ్వర్యంలో 'అమ్మ కోసం ఒక చెట్టు' క్యాంపెనింగ్ లో భాగంగా వ్యాసరచన పోటీలు, మొక్కల పెంపుదలపై ప్రతిజ్ఞ, మొక్కలు నాటడం కార్యక్రమాన్ని శనివారం మామిడికుదురు లో నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షులు కటికిరెడ్డి గంగాధరం అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో సుభద్ర నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ వెంకటేశ్వరరావు (అమలాపురం) మాట్లాడారు. కార్యక్రమంలో గెయిల్ ట్రైనింగ్ సెంటర్ మేనేజర్ సురేష్, ఆక్సిజన్ అసోసియేషన్ సెక్రటరీ వాంద్రాశి రాజేష్, లీలా, లక్ష్మీ రాజేశ్వరి తదితర యువత పాల్గొన్నారు.

కిషోర బాలికల వికాసంపై అవగాహన

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

కిషోర బాలికల వికాస కార్యక్రమం శనివారం మండలంలోని వడ్లూరు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కౌమార దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆరోగ్య సలహాలను, పునరుత్పత్తి, బాల్య వివాహాల వల్ల సంభవించే నష్టాలను హెచ్ఎం వెంకటలక్ష్మి వివరించారు. శ్రీతేజ పోక్సో చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పద్మావతి, లక్ష్మి, సుందరమ్మ, స్వర్ణ కుమారి పాల్గొన్నారు.

బెల్ట్ షాపులపై ఉక్కుపాదం : ఎంఎల్ఎ బత్తుల

ప్రజాశక్తి - సీతానగరం

రాజానగరం నియోజకవర్గంలో బెల్ట్ షాపులు, సారా, గంజాయి వంటి మాదకద్రవ్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంఎల్ఎ బత్తుల బలరామకృష్ణ ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. శనివారం తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘ వ్యతిరేక శక్తులు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఇలాంటి చర్యలను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. బెల్ట్ షాపులు, సారా ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, ప్రజలను చైతన్యపరచాలన్నారు. సమావేశంలో శ్రీకృష్ణపట్నం గ్రామ సర్పంచ్ కిమిడి శ్రీరామ్, భూపాలపట్నం సర్పంచ్ గుల్లింకల లోవరాజు పాల్గొన్నారు.

నారుమడులను పరిశీలించిన ఎఒ

ప్రజాశక్తి - కాట్రేనికోన

నకిలీ విత్తనాలతో మోసపోయిన ఘటనపై కాట్రేనికోన మండల వ్యవసాయ అధికారి బి.మృదుల క్షేత్రస్థాయిలో నారు మడులను పరిశీలించారు. వెంకమ్మ చెరువు గ్రామం పరిధిలో భారతి కంపెనీకి చెందిన 333 అనే విత్తనాలు సుమారు 30-40 శాతం మాత్రమే మొలకలు వచ్చినట్లు ఆమె పేర్కొన్నారు. పది రోజులు గడిచిన విత్తనాలు మొలక రాలేదని రైతుల్ని డీలర్ మోసం చేశారని బాధిత రైతులు ఆరోపించారు. స్థానిక వెంకట సుబ్రహ్మణ్య ట్రేడర్స్ కు చెందిన డీలర్ గ్రంధి నాగేశ్వరావుకు నోటీసులు ఇచ్చినట్లు ఎఒ శనివారం విలేకరులకు తెలిపారు. ఎరువుల షాపు నుంచి సుమారు 60 మంది రైతులకు భారతి 333 రకం విత్తనాలు అమ్మకాలు జరిగినట్లు గుర్తించమన్నారు. షాపు యజమానికి నోటీసులు జారీ చేసి మొలకగట్టిన తర్వాత మాత్రమే రైతులకు అమ్మాలని, కొనుగోలు రసీదు కూడా రైతులకు ఇవ్వాలని నోటీసులో పేర్కొన్నట్లు ఎఒ తెలిపారు.

కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని నగర పంచాయతీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు ఎం శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అనుబంధ సంస్థ సిఐటియు పిలుపు మేరకు నగర పంచాయతీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు చేస్తున్న సమ్మె ఏడో రోజైన శనివారం నగర పంచాయతీ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన శిబిరంలో కార్మికులు విధులను బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు. ఈ సమ్మె ఉద్దేశించి శ్రీనివాసరావు మాట్లాడారు. ఈ సమ్మెకు నగర పంచాయతీ ఫ్లోర్ లీడర్ ములపర్తి బాలకృష్ణ, పట్టణ టిడిపి అధ్యక్షుడు దొమ్మేటి రమణ కుమార్, టిడిపి నాయకులు, అలాగే విఆర్ఒల సంఘం జిల్లా నాయకుడు కడలి బాలాజీ, విఆర్ఒలు మద్దతు తెలిపారు.శిబిరంలో ఎస్.అజయ్ కుమార్, ఎన్. అరుణ్ కుమార్, జి.రమేష్, శ్రీనివాసరావు, వైవి.రమణ, ఎ. సత్తిబాబు, వై.ప్రసాద్, ఎస్.రామరాజు, జి. వెంకటేశ్వర రావు, కె.శివ, కె.గోవిందు, కె.శరత్ పాల్గొన్నారు.

ఈదరాడలో వైసిసి కార్యకర్తల సమావేశం

ప్రజాశక్తి - మామిడికుదురు

ఈదరాడలో ఎంపిపి కుసుమ వనజ కుమారి అధ్యక్షతన శనివారం వైసిపి కార్యకర్తల సమావేశం నిర్వహించారు.మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు, రాజోలు నియోజకవర్గం పరిశీలకులు మట్టపర్తి నాగేంద్రలు మాట్లాడుతూ బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రతీ కార్యకర్త కష్టపడి పనిచేసి విజయవంతం చేయాలని కోరారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో కటకంసెట్టి ఆదిత్య, తెన్నేటి కిషోర్, ఉచ్చుల విష్ణు, కుసుమ శ్రీధర్, కూనపరెడ్డి రాంబాబు, మామిడికుదురు ఎంపిటిసి సభ్యులు నైనాల సీతామహాలక్ష్మి సత్యమూర్తి, కంచి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ వేగుళ్లను కలిసిన మాచర పిఎసిఎస్ ఛైర్మన్

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మాచర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) ఛైర్మన్‌గా నియమితులైన గుర్రాల సత్య తారకృష్ణ, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ గుడాల జయబాబు ఆధ్వర్యంలో శనివారం మండపేట టిడిపి కార్యాలయంలో రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మాచర పిఎసిఎస్ ఛైర్మన్, సత్య తారకృష్ణను. మెంబర్లు మామిడిశెట్టి సూర్యనారాయణ, బడుగు నల్లయ్య లను ఎంఎల్ఎ వేగుళ్ల సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాచర గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు,పాల్గొన్నారు.

నేడు వైసిపి నియోజకవర్గ స్థాయి సమావేశం

ప్రజాశక్తి -కొవ్వూరు

వైసిపి నియోజకవర్గస్థాయి సమావేశం ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు కొవ్వూరులో లీటరరీ క్లబ్ కల్యాణ మండపంలో మధ్యాహ్నం మూడు గంటలకు నిర్వహించినట్టు ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి తలారి వెంకట్రావు తెలిపారు. బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీపై నిర్వహించే ఈ సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, నియోజకవర్గ పరిశీలకుడు శ్రీనివాస్ రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు

ఎన్ఆర్ఐ వెంకటపతి రాజా అరెస్ట్

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

రాజోలు నియోజకవర్గంలో పలు రాజకీయ సామాజిక అంశాలపై పోరాటం చేస్తూ పేరు గడించిన ఎన్ఆర్ఐ ఎనుముల వెంకటపతి రాజా శనివారం సఖినేటిపల్లి పోలీసులు అరెస్టు చేశారు. సఖినేటిపల్లి మండలం కేశవ దాసుపాలెం గ్రామంలో గల మెండుపాలెం పెద్దింట్లమ్మ ఆలయం విషయంలో తలెత్తిన వివాదంకొన్నేళ్లుగా సాగుతుంది. ఒక వర్గానికి వెంకటపతి రాజా నాయకత్వం వహిస్తున్నారు. ఇటీవల లండన్ నుండి ఇండియాకు విచ్చేయడంతో మళ్లీ మెండు పాలెం పెద్దింట్లమ్మ వారి ఆలయ వివాదం తెరమీదకు వచ్చింది. ప్రస్తుతం ఆలయ వ్యవహారాన్ని కొంతకాలంగా రెవెన్యూ, ఎండోమెంట్స్, పోలీసులు సంయుక్తంగా పర్యవేక్షిస్తున్నారు. ఈ దశలో వెంకటపతి రాజా పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించడంతో కొత్తపేట డిఎస్‌పి సుంకర మురళి, రాజోలు సి ఐ నరేష్ కుమార్ చెప్పే ప్రయత్నం చేశారు. చర్చలు సఫలీకృతం కాకపోవడంతో కొద్దిపాటి తోపులాట మధ్య ఎన్నారై రాజాతోపాటు మరికొందరిని అరెస్టు చేసి రాజోలు తరలించారు.

వైసిపి నాయకులపై వ్యాఖ్యలపై ఆగ్రహం

ప్రజాశక్తి -మండపేట

సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్‌లవి బూటక హామీలు అంటూ వైసిపి నాయకుల వ్యాఖ్యలపై ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తంచేశారు. మండపేట టిడిపి కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మొన్నటి వరకు ఎంఎల్ఎ తోట త్రిమూర్తులుకే బుర్ర చెడిందని అనుకుంటే ఇప్పుడు మాజీ మంత్రి బొత్స సత్యనారాయణకు కూడా బుర్ర చెడిందని విమర్శించారు. శుక్రవారం జరిగిన బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

పిఎసిఎస్ చైర్మన్ రామారెడ్డికి సత్కారం

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని జొన్నాడలో మందుల షాపు శ్రీను గెస్ట్ హౌస్ వద్ద శనివారం పిఎసిఎస్ చైర్ పర్సన్ మేడపాటి రామారెడ్డికి శనివారం రెడ్డి సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు తాడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు తాడి తమ్మిరెడ్డి, సభ్యులు మల్లిడి సూర్యనారాయణ రెడ్డి, వెలగల మౌళి ప్రకాష్ రెడ్డి, సత్తి ప్రదీప్ రెడ్డి, పులగం మణికంఠ రెడ్డి, గొలుగూరి మహేష్ రెడ్డి, కర్రీ సూర్య భాస్కర్ రెడ్డి, నాంధ్ర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వాడపల్లిలో యాత్రికుల రద్దీ

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి శనివారం యాత్రికుల రద్దీ పెరిగింది. యాత్రికులకు ఇబ్బందులు తలెత్తకుండా రద్దీ కనుగుణంగా ఆలయ డిసి నల్లం సూర్య చక్రధర్ రావు ఏర్పాట్లు చేశారుర. శనివారం 70వేలకు పైబడే యాత్రికులు స్వామివారిని దర్శించుకున్నారు.

క్షయ నిర్మూలన అందరి బాధ్యత

ప్రజాశక్తి-కడియం

టిబి ముక్త్ భారత్ అభియాన్ సాధనకోసం అందరూ కృషి చేయాలని, టిబి అనుమానితులు వెంటనే కఫం పరీక్ష చేయించుకోవాలని వైద్యాధికారులు డాక్టర్ మణిజ్యోత్స్న, డాక్టర్ జెస్సీ సుప్రియ పేర్కొన్నారు. మండలంలోని వేమగిరి, వీరవరం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో శనివారం టిబి ముక్త అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. టిబి సూపర్వైజర్ శేషు, తులసి, శ్రావణి, వర్మ, సునీత, మల్లిక, అను ప్రసన్న ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐఐటి విద్యార్థి రాజుకు సత్కారం

ప్రజాశక్తి - ఆలమూరు

జిల్లా కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంధిపూడి గ్రామ సర్పంచ్ తోట భవాని, వెంకటేశ్వర్లు దంపతుల కుమారుడు తోట వెంకటరాజు జెఇఇ అడ్వాన్స్ ద్వారా ఐఐటి ముంబైలో చేరారు. ఈ నేపథ్యంలో శనివారం విద్యార్థికి సంఘ జిల్లా నేత కె.తాతాజీ సమక్షంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ లో జరిగే రాష్ట్రస్థాయి సదస్సులో ఈ విద్యార్థికి రూ.10 వేలు స్కాలర్షిప్ అందజేస్తామని కొత్తపేట నియోజకవర్గ కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అద్దరి శ్రీనివాసరావు తెలిపారు.

ఎరువుల వినియోగంపై శిక్షణ

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

నల్లూరులో ఖరీఫ్‌లో ఎరువుల వినియోగంపై శనివారం రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వ:హించారు. ఎఒ డిఆర్‌సి మనోహర్, మండల వ్యవసాయాధికారి బలుసు రవి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్, నాయకులు, రైతులు, మండల సిబ్బంది, పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, KONALA ADILAXMI, W/o Konala Ramareddy previously called **KONALA LAXMI,** Resident of No. 1-108/1, Main Road, Panchayati board veedhi, Ramavaram, East Godavari - 533264, now changed my name from **KONALA LAXMI** to **KONALA ADILAXMI.** Hence forth I will be called as **KONALA ADILAXMI** for all purpose.

పాస్ పోర్టు పోయినది

కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం రౌతులపూడి గ్రామానికి చెందిన బోడపాటి లక్ష్మి w/o. అర్జునుడు (lateలేటు) గార్కి చెందిన ఒరిజినల్ పాస్‌పోర్టు **నెం.S6411988** ఏప్రియల్ నెలల్లో **9-4-2025** తేదిన హౌస్ మార్పు చేస్తున్నపుడు నాయొక్క పాస్ పోర్టు మిస్ అయినది. ఎవ్వరికైనా దొరికిన యెడల ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

బోడపాటి లక్ష్మి
w/o. అర్జునుడు(లేటు), D.No.9-273/3
రౌతులపూడి, రౌతులపూడి మండలం,
కాకినాడ జిల్లా, సెల్:8555002665

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు : కాకినాడ
I.A.No.1453/2024; O.S.No.69/2017
Between:
చింతకాయల సావిత్రి, వగైరా ...పిటీషనర్లు / ప్లెయింటిఫ్స్
మరియు
దోమానారాయణ, వగైరాలు ...రెస్పాండెంట్లు / డిఫెండెంట్లు
R_5 : **దోమా కన్నారావు,** S/o. లేటు నారాయణ, కూలీ, గిరియమ్‌పేట, యానాం.
R_6 : **దోమా శివరామ శ్రీనివాస్,** S/o.లేటు నారాయణ, ఆటో డ్రైవర్, గిరియమ్‌పేట, యానాం.

పైన తెలిపిన I.A.No.1453/2024 లో మిమ్మల్ని వారసులుగా చేర్చమనే పిటీషన్‌లో మీరు 5,6వ రెస్పాండెంట్లు అయ్యివున్నారు. శ్రీ కోర్టు వారి ద్వారా మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. పైన తెలిపిన పిటీషన్ **ది. 31-07-2025 సం॥** తేదీన వాయిదా అయ్యివున్నది. కావున పై తేదీన పైన తెలిపిన కోర్టులో మీరు హాజరై ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని యెడల పైన తెలిపిన పిటీషన్ మీ పరోక్షమున తీర్మానము చేయబడుననియు ఇందుమూలముగా తెలియపరచడమైనది.

|| By Court Order ||
కాకర వెంకటేశ్వరరావు, అడ్వకేట్
#12-1-40, జవహర్ వీధి, కాకినాడ.
Ph: 0884-2367503, Cell: 9848314081

IN THE COURT OF THE III ADDL. SENIOR CIVIL JUDGE, KAKINADA
O.S.No.70 / 2023
Between:
Marthi Kamakshi Rama ...Plaintiff
and
Jayanthi Lakshmi Narasimha Murthy & others ...Defendants
Defendants:
D1: Jayanthi Lakshmi Narasimha Murthy, S/o. (Late) Venkata Ramana Murthy, Hindu, Employee, D.No.4-1-30/13, Hegdevari Street, Opp. to Municipal Park, Amalapuram, Dr. B.R. Ambedkar Konaseema District.
D3: Jayanthi Rajeswari, W/o. (Late) Venkata Ramana Murthy, Hindu, Employee, D.No.4-1-30/13, Hegdevari Street, Opp. to Municipal Park, Amalapuram, Dr. B.R. Ambedkar Konaseema District.

పై నెంబరు దావాలో 1వ మరియు 3వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హజరు నిమిత్తం ది.**01-08-2025** తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
బోయనపల్లి రాధాకృష్ణ
A.అనిల్‌కుమార్ రాజా
అడ్వకేట్స్, డో.నెం.6-1-9, జవహర్ వీధి
కాకినాడ, కాకినాడ జిల్లా, సెల్: 9440323951

PUBLIC NOTICE

Client PILLI LAKSHMI, W/o. Pattabhi, R/o. Polamuru, Anaparthi Mandal, E.G.Dist., on dt. 15-7-2025 at about 11.00 A.M. while he was going to attend the State Bank of India, Anaparthi Branch from his house Polamuru by Bus along with his **original Regd. Sale deed dt. 16-2-1989 (Doct. No. 286 of 1989 SRO, Ramachandrapuram)** relating to his House site of an extent of 175-5 sq.yds in R.S. No. 17/ and when she reached Anaparthi State Bank, she found missing the **document no. 286/1989** from her Bag. If anybody trace out the document they may hand over the document to my client Pilli Lakshmi or to the undersigned.

MYLAVARAPU SRIMANNARAYANA MURTY
Advocate, 19-4-24,
Kambala Cheruvu
Rajahmundry Rajahmundry
DT.19-7-2025 Cell: 98662 79439

కోర్టు సమన్లు

మహారాజశ్రీ ప్రత్తిపాడు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No.210/2022
సారిక మరిడయ్య ...వాది
మరియు
సారిక సత్తిబాబు వగైరాలు ...ప్రతివాదులు
7వ ప్రతివాది:
సారిక సురేష్, S/o. (లేటు) వీరబ్బాయి, పేరవరం, ఏలేశ్వరం మండలం.

కోర్టు వారి ఆర్డరుపై తెలియచేయునది ఏమనగా, పై నెంబరు దావాలో మీ హాజరు నిమిత్తమై సమన్లు పంపుతుండగా మీరు అందుకోకుండా ఉన్నందున, యిందుమూలంగా తెలియచేయునదేమనగా పై నెంబరు పిటీషను వాయిదా **ది. 25-07-2025న** ఉన్నందున, సదరు తేదీన పై కోర్టువారి ఎదుట మీరు **ఉదయం గం. 10-30 ని॥లకు** స్వయంగా కాని, అడ్వకేట్ ద్వారా గాని హాజరు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని గ్రహించగలరు.

కొత్త మాణిక్యాలరావు,
న్యాయవాది, పిఠాపురం,
కొల్లా వీర్రాజు,
పిఠాపురం.
ది.19-07-2025 న్యాయవాది. ప్రత్తిపాడు

మహారాజశ్రీ 3వ అదనపు జిల్లా జడ్జి, కాకినాడ వారి కోర్టులో
ARB E.P. 262 of 2025 in ARBITRATION CASE No.104 of 2023
Between:
M/s. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
(పూర్వం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్) తరపున సీనియర్ బిజినెస్ మేనేజర్ మరియు పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్ వెంకట రమణ కె, శ్రీ బాల ఈఎన్‌టి హాస్పిటల్ ఎదురుగా, దంటు వారి వీధి, కాకినాడ జె.సి.జె.సి. లిమిట్స్ ...**డి.హెచ్.ఆర్**
మరియు
1. పారుపూడి సుజాత, తండ్రి: సుబ్బారావు, 34 సం॥లు, బిజినెస్, డోర్ నెం.2-311/1, వినాయక వీధి, చీడిగ, కాకినాడ రూరల్, కాకినాడ జిల్లా
2. గరిమెళ్ళ వెంకట సత్య సూర్య రామ
3. పారుపూడి బాపూ రావు ....రెస్పాడెంట్స్/జె.డి.ఆర్స్

పై నెంబరు గల ఆర్బిట్రేషన్ అవార్డ్ తాలూకు సొమ్మును వసూలు ఇప్పించవలసిందిగా కోరుతూ డి.హెచ్.ఆర్. దాఖలు చేసిన ఇ.పి.లో కోర్టు వారి ఆర్డరు ప్రకారం 1,2,3 వ జె.డి.ఆర్./ప్రతివాదికి మహారాజశ్రీ పైన తెలిపిన కోర్టు వారు ఆర్డర్ 21 Rule 54 C.P.C ప్రకారం 1వ జె.డి.ఆర్.కు దిగువ షెడ్యూలు ఆస్థి జప్తు నోటీసులు ఆర్డరు చేసియున్నారు. పై నెంబరు ఇ.పి. ది. **21-07-2025** తేదీన వాయిదా అయి ఉన్నది. కావున మీరు పై తేదీన పైన తెలిపిన కోర్టులో ఉదయం 10.30 ని॥లకు హాజరై ఆక్షేపణలు తెలియ పరచుకొనవలెను. లేని ఎడల పై ఇ.పి. తమ పరోక్షమున తీర్మానము చేయబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

PETITION SCHEDULE PROPERTY OF THE JDR-1 (Parupudi Sujatha)
A-Schedule property Situated at Survey No: 1317 extent of 58.2 Sq. Yards Situate at house No:10-4-11, Ramarao Peta Area-1, Kakinada Urban, Kakinada SRO, East Godavari Dist., is bounded by
East: 28.0 Ft., D.No: 10-5-52/1: Anand Nilayam **South:** 25 Ft., 40 Ft., wide joint Way Site beyond that D.No: 10-4-11 Apartment **West:** 48.00 Ft. site of regain Veera Swamy **North:** 25 Ft. compound wall of TV Rao
The above bounded 58.32 Sq. Yards site along with RCC Building With all easement rights There of.

గొలకోటి విశ్వేశ్వర దేశి, అడ్వకేట్,
డోర్ నెం.3-17-48/9ఎ,
కాకినాడ సంజీవరావునగర్, గొడారిగుంట,
ది.19-07-2025 కాకినాడ, సెల్: 94402 62977

పేరు మార్పు

తూర్పు గోదావరి జిల్లా, గోపాలపురం మండలం, జగన్నాథపురం గ్రామం, డోర్‌నెం.2-43కి చెందిన **పోసిన జేజి వరప్రసాద్** అను నేను మరియు నా తండ్రి గారు **పోసిన సత్యన్నారాయణ వరప్రసాద్** మా యొక్క పేర్లు మార్పు చేయ వలసినదిగా కోరుచున్నాము. ఇంతకుముందు మా పాత పేర్లు **పోసిన జీజీ వరప్రసాద్,** తండ్రి **పోసిన సత్యనారాయణ**గా ఉన్న పేర్లను క్రొత్త పేర్లు పోసిన **జేజి వరప్రసాద్,** తండ్రి **పోసిన సత్యన్నారాయణ వరప్రసాద్**గా మార్చ వలసిందిగా కోరుచున్నాము.

పోసిన జేజి వరప్రసాద్, S/o.పోసిన సత్యన్నారాయణ వరప్రసాద్, జగన్నాథపురం,
గోపాలపురం మండలం, తూ.గో.జిల్లా.
సెల్: 9618123479

IN THE COURT OF TGHE A.P. CO-OPERATIVE TRIBUNAL AT VIJAYAWADA
O.A. No. 02/2023
Between :
Modepalli Naga Brahma Chary, S/o Late Subba Rao, R/o Kothapet Centre, Main Road, Pothavaram Village, Nallajarla Mandal, East Godavari District ... Appellant
AND
R3 : The Pothavaram Co-Operative Building Society Ltd., No.E 1379, Pothavaram Village, Nallajarla Mandal, East godavari District. .... Respondent

పై నెంబరు గల ఓ.ఏలో అప్పిలెంట్, రెస్పాండెంటు అయినటువంటి మీపై పై కోర్టులో అప్పీలు వేసివున్నారు. సదరు శ్రీ కోర్టువారు ఎన్నిసమన్లు పంపిననూ అందుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు పేపరు పబ్లికేషన్‌కు ఉత్తర్వులు జారీ చేసివున్నారు. కావున మీరు ది. 18-8-2025వ తేదీన ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, లేదా ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై ఏమైనా ఆక్షేపణలున్న యెడల తెలుపుకొన గలరు. లేనిచో పై నెంబరుగల అప్పీలును మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.
వాయిదాతేది : 18-8-2025

M. Parameswara Rao, B.Com., LL.B.,
Advocate,
D.No. 31-15-11, Katurivari Street,
Machavaram Down,
Vijayawada - 520 004.
Cell : 9390606066

పత్రికా ప్రకటన

మా క్లయింటు కాకినాడ జిల్లా, పెద్దాపురం వాస్తవ్యులు యినుమర్తి సత్యనారాయణ గారి కుమారుడు యినుమర్తి వీరభద్రరావు గారి సంజాయిషీపై తెలియజేయునది ఏమనగా,

మా క్లయింటు అయిన శ్రీ యినుమర్తి వీరభద్రరావు గారు ది. 14-7-2025వ తేదీన పెద్దాపురం మెయిన్‌రోడ్‌లో వారి యొక్క ఆస్తి యొక్క దస్తావేజు ది. 25-6-2007, Doc. No. 1427/2007, జిరాక్స్ నిమిత్తం తీసుకొని వెళ్లగా పడిపోయినది. సదరు ఆస్తి వారు ది. 25-6-2007వ తేదీన గుణ్ణం రంగారావు గారు వగైరాల వలన క్రియం పొందియున్నారు. అది ఎవరికి అయిన దొరికినచో మా క్లయింటుకు గాని, నాకు గాని అందజేయవలెను.

షెడ్యూలు: తూర్పుగోదావరి జిల్లా, పెద్దాపురం మండలం, పెద్దాపురం సబు డి., పెద్దాపురం మున్సిపాలిటీకి చెందిన పెద్దాపురం తాలూకు వార్డు నెం.3, డోరు నెం. 4-1-21 గల యింటికి చేరియున్న జిరాయితీ మెర్క టి.ఎస్. నెం. 1-1-6/1, పూరా య. 4.02 సెంట్లులో మధ్య గల ఖాళీ నివేశ్న స్థలమునకు హద్దులు.

తూర్పు: అ. 60లు శ్రీకాకోళపు శ్రీనివాసరావు గారి స్థలం. **దక్షిణం:** అ. 33లు యిరవై అడుగుల వెడల్పు గల రోడ్డు. **పడమర:** అ. 60లు దర్భిపూడి వెంకట సుబ్బారావు గార్కి విక్రయించిన స్థలం. **ఉత్తరం:** అ. 33లు మలిపెద్ది సత్యలక్ష్మి గార్కి విక్రయించిన స్థలం.

ఈ హద్దుల మధ్య 220 చ॥గ॥ లేక 183.94 చ॥మీ॥ స్థలం.

మా క్లయింటు నెం. 9247233313

పి.మృత్యుంజయరావు, అడ్వకేటు
పెద్దాపురం, సెల్: 9848113611